వ్యవసాయ కూలీలను నిర్వాసితులుగా గుర్తించండి

మునగపాక, అచ్యుతాపురం లను నక్కపల్లి కి మార్చొద్దు : విదసం డిమాండ్

విశాలాంధ్ర-అనకాపల్లి: నక్కపల్లి మిట్టల్ స్టీల్‌ప్లాంటు నిర్మాణ భూముల్లో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలను నిర్వాసితులుగా గుర్తించి ఉద్యోగాలు కల్పించాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట రావు మాట్లాడుతూ. మిట్టల్ స్టీల్ ప్లాంటు కోసం కేటాయించిన 2 వేల ఎకరాల భూముల రైతులకు నష్టం పరిహారం చెల్లించి ప్లాంటులో ఉపాధికి హామీ లభించినప్పటికీ ఆ భూముల్లో వ్యవసాయ కూలీలుగా పనిచేసి న చందనాడ , డీల్ పురం, వెంపాడు, రాజయ్య పేట గ్రామాలకు చెందిన వెయ్యి కుటుంబాల దళితులు ఉపాధి కోల్పోయారన్నారు .. భూములు కోల్పోయిన రైతులు మాదిరిగానే వ్యవసాయ కూలీలను కూడా నిర్వాసితులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి రేవిడి కృష? మాట్లాడుతూ. మునగ పాక, అచ్యుతాపురం మండలాలను నక్కపల్లి కొత్త రెవెన్యూ డివిజన్ లో కాకుండా అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని ఈ రెండు మండలాలు అనకాపల్లి కి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని, నక్కపల్లి లో కలిపితే ప్రజలు 40 కిలోమీటర్లు దురాభారం భరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో విదసం జిల్లా అధ్యక్షుడు మట్ల అప్పారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ చవల నాగేశ్వర రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దిమ్మల జగ్గారావు పాల్గొన్నారు.

విత్తన, విద్యుత్ బిల్లును రద్దు చేయాలి

సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్

విశాలాంధ్ర-అనకాపల్లి: సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రం నెహ్రూ చౌక్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం , సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో విత్తన బిల్లు, విద్యుత్ బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ. విత్తన బిల్లుపై రైతులు,రైతు సంఘాలు అభిప్రాయాలు చెప్పటానికి 6నెలల గడువు పెంచాలని,నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతే పరిహారం ఇచ్చేలా చట్టంలో నిబంధన పొందుపరచాలని,విత్తన బిల్లును మోడల్ చట్టంగా చేసి రాష్ట్రాలు తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మార్చుకునే అవకాశం కల్పించాలని,కేంద్రం, రాష్ట్రాల అధికారాలను హరించకుండా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే విత్తన కంపెనీలు తమ విత్తనాలను ప్రభుత్వ సంస్థల ద్వారానే ధ్రువీకరణ తప్పనిసరిగా పొందేలా చేయాలని, విత్తన ధరలు, సరఫరా, నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని,నకిలీ విత్తనాలకు జరిమానాతో పాటు ఐదేళ్ల నిషేధం విధించాలని నిబంధన చెయ్యాలని డిమాండ్ చేశారు.నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు 60 రోజులలో గరిష్ట దిగుబడికి సమానమైన పరిహారం ఇవ్వాలని స్పష్టమైన నిబంధనలు పొందుపరచాలని, విత్తన కంపెనీలు రైతులు వ్యవసాయ అధికారులతో ట్రై పార్టీ అగ్రిమెంట్ ఉండాలని, మధ్య దళారులు ఒప్పందం చేసుకున్న ధరతో విత్తన పంటను పూర్తిగా కొనుగోలు చెయ్యాలని, రైతులు,రైతుల సంఘాల అభిప్రాయాలు తీసుకున్న తరువాతే పార్లమెంట్ లో ఆమోదానికి పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతాంగానికి ఉచిత విద్యుత్తు పథకాన్ని కొనసాగించాలని,వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్మార్ట్ ఎలక్ట్రిసిటీ మీటర్లు పెట్టే విధానానికి స్వస్తి పలకాలని, పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి రాజానా దొరబాబు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతే రాజు రైతు లేకపోతే ప్రభుత్వాలు మనగడు లేదని చెపుతూనే నేడు వారిజనజీవన విధానం పూర్తిగా నష్టపోయే పరిస్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు.విత్తన బిల్లును. విద్యుత్ బిల్లును రద్దు చేసి వారికి పూర్తిగా సహకరించాలని కమ్యూనిస్టు పార్టీ తరపు నుంచి సంపూర?మైన మద్దతు రైతులకు ఇస్తామని అన్నారు. రైతు నాయకులు గండి నాయన బాబు , ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ రూరల్ కార్యదర్శి లు తాకాసి వెంకటేశ్వర , వియ్యపు రాజు. వై ఎన్ భద్రం, కోరుబిల్లి శంకర్రావు, పప్పల ఈశ్వరరావు ,నరాల శెట్టి సత్యనారాయణ, .కండుబోతులబుజ్జి , రైతు సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారం వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-గొలుగొండ: భూమి తగాదాలు పోలీస్ స్టేషన్, కోర్టులు సంవత్సర కాలం గా ఉన్నా సమస్యలు ప్రజా వేదిక ద్వారా సామరస్యంగా ప్రభుత్వ రెవెన్యూ అధికారులు వేగవంతంగా పరిష్కారం చూపాలని సిపిఐ మండల కార్యదర్శి జి.రాధాకృష్ణ గొలుగొండ మండల గ్రీవెన్స్ లో వినతిపత్రం ఇచ్చారు. అనంతరం జి రాధాకృష్ణ మాట్లాడుతూ పాత మల్లంపేట పంచాయతీ చంద్రయ్యపాలెం గ్రామ సర్వే 936-4,5 తొమ్మిది ఎకరాల భూమి గిరిజన వారసులుగా సుమారు 100 సంవత్సరాలు పూర్వ కాలం నుండి బంజర భూమి సాగు చేసుకుంటూ చంద్రియ్యపాలెం ఊరులో నివాసం ఉంటున్నారని, 1956 లో డి పట్టాలు ఇచ్చారని, 1967 సం,,లో రిజిస్ట్రేషన్ జరిగిందని అన్నారు. 2000-2025 మధ్యకాలంలో పట్టాలు పొందియున్నారు. సాగులో ఉన్న భూమికి ప్రభుత్వం డి పట్టాలు ఇచ్చిన భూములకు ఎలా రిజిస్ట్రేషన్ అయింది.. తాతలు ముత్తాతలు నుండి సాగు చేసుకుంటూ సంరక్షణ చేస్తూ ఊరు నివాసంగా ఉంటూ జీవనం సాగిస్తున్నటివంటి గిరిజనులకు ఏ ఒక్క నోటీసులు ఇవ్వకుండా వారికి ఎటువంటి న్యాయం చేయకుండా సాగులో ఉన్న పంటను నోచుకోలేక 2000 సంవత్సరం నుండి నేటి వరకు పోలీస్ స్టేషన్,కోర్టులు అని ఇరువర్గ అసామీలు చాలా సంవత్సరాల నుండి ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్దలు మానవ ద ృక్పథంతో ఆలోచన చేసి ఎటువంటి డబ్బు,రాజకీయ పార్టీలకు అతీతంగా ఇరు పార్టీలు సామాన్య ప్రజలు కాబట్టి వారికి సమన్యాయం జరిగేలా ప్రజావేదిక ద్వారా ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ఈ భూ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు కూడా దొర, గిరిజన రైతులు దారబాబు, అప్పలనాయుడు వీరబాబు, పెదబాబులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

గెడ్డపాలెం కొండను పరిశీలించిన పురావస్తు శాఖ అధికారులు

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని గెడ్డ పాలెం గ్రామంలో బౌద్ధ విగ్రహాలు గ ృహను రాష్ట్ర పరావస్తు శాఖ అధికారులు పరిశీలించారు. స్థానికుల సమాచారం మేరకు రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శనశాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.ఫల్గుణరావు ఆధ్వర్యంలో బ ృందం ఈ గ్రామంలో బౌద్ధ స్థలమును పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. స్థానికులతో కలిసి కొండపైకి వెళ్లి విగ్రహాల తోపాటు గ ృహాన్ని చూసి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పూర్వం నుంచి కొండపై ఈ విగ్రహాలు గ ృహ ఉందని తెలియజేశారు. తదుపరి నివేదికను కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తామని ఏడి తెలిపారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ టెక్నికల్ అసిస్టెంట్ కె. శ్రీనివాసరావు, ఆర్కియాలజికల్ అసిస్టెంట్ డి. విశ్వేశ్వరరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

..ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులపై కోతులు దాడి...

ఇద్దరు గిరిజన బాలికలకు గాయాలు

విశాలాంధ్ర-రావికమతం : రావికమతం ఎస్సీ బాలికల వసతి గృహంలోని బాలికలపై కోతులు దాడి చేశాయి. కోతుల దాడిలో సేదరి మంగ, స్నేహ అనే ఇద్దరు బాలికలు గాయపడ్డారు. ఆ ఇద్దరూ మండలం లో చీమల పాడు శివారు పెదగరువు, రాయిపాడుకు చెందిన గిరిజన బాలికలు. ఆదివారం రాత్రి సమయంలో కోతులు వసతిగృహం లోని బాలికలపై దాడికి తెగబడ్డాయి. బాలికలను ఆదివారం అర్ధ రాత్రి స్థానిక పి హెచ్ సి తరలించి ప్రాథమిక శికిత్స అందించారు. జరిగిన సంఘటన వసతి గృహం సిబ్బంది గొప్యం గా ఉంచారు.సోమవారం సాయంత్రం వరకూ బయటకు పొక్కకుండా ఉన్నారు.ఎస్సీ బాలికల వసతి గృహానికి పక్కనే ఉన్న బీసీ బాలికల వసతి గృహంలో గత నెలలో కుక్కలు ప్రవేశించి రాత్రి సమయంలో నిద్రిస్తున్న 12 మంది బాలికలపై దాడి చేశాయి. కుక్కల దాడిలో గాయపడిన బాలికలను నర్సీపట్నం ఏరియా, అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రులకు తీసుకెళ్లి వైద్యం చేయించారు. తాజాగా ఆదివారం రాత్రి ఎస్సీ వసతి గృహంలోని ఇద్దరు బాలికులు కోతుల దాడిలో గాయపడ్డారు. దీంతో రెండు బాలికల వసతి గృహాలకు జంతువుల నుంచి రక్షణ లేకుండా పోయిందని బాలికల తల్లీ తండ్రులు ఆందోళన చెందుతున్నారు. బీసీ బాలికల వసతి గృహం ప్రహరీ ఎత్తు మూడు అడుగుల కంటే తక్కువ ఎత్తులో ఉంది. ప్రహరీ ఎత్తును పెంచడంతో పాటు రక్షణ చర్యలు తీసుకునే విషయంలో అధికారులు చర్యలు తీసుకోవట్లేదంటూ బాలికల తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతిగృహం చుట్టూ తాత్కాలికంగా గ్రీన్ మేటీలను పరదాలుగా కట్టారు. దీనితో బాలికలకు రక్షణ కరువైంది. కోతుల దాడి విషయాన్ని వసతి గృహం సిబ్బంది గోప్యంగా ఉంచడంతో. ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు గేమిల వాసు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరావు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సూరిబాబు, డప్పు కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎత్తుల రాజు వసతి గృహ సిబ్బంది పై అగ్రహం వ్యక్తం చేశారు సంబందించిన అధికారులు స్పందించి వసతి గృహానికి రక్షణ చర్యలు చేపట్టా లని డిమాండ్ చేసారు..

పరిపాలన సౌలభ్యం కొరకు డివిజన్ ఏర్పాటు అభినందనీయం

టీడీపీ నాయకులు లింగన్న నాయుడు, వేచలపు జనార్ధన్

విశాలాంధ్ర-కోటవురట్ల: ప్రజలకు సుపరిపాలన అందించాలని లక్ష్యంతో నక్కపల్లి కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల తెదేపా నాయకులు పెట్ల లింగన్న నాయుడు వేచలపు జనార్ధన్ అన్నారు. సోమవారం మండల తెదేపా అధ్యక్షులు పెట్ల లింగన్న నాయుడు అధ్యక్షతన జల్లూరు లో కల తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ నక్కపల్లి ప్రాంతం పారిశ్రామికంగా అభివ ృద్ధి చెందుతున్న తరుణంలో పరిపాలన సౌలభ్యం కొరకు నక్కపల్లి కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతం మరింత పారిశ్రామికగా అభివ ృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్య శాఖ మంత్రి లోకేష్, హెూం మంత్రి వంగలపూడి అనితకు మండలం తరుపున ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న కాలంలో కోటవురట్ల మండలంలో ఫుడ్ ప్రాసెస్ యూనిట్ ఏర్పాటు జరిగే అవకాశం ఉందన్నారు. నక్కపల్లి కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం ద్వారా పాయకరావుపేట ఎలమంచిలి నియోజకవర్గాలు పారిశ్రామికంగా అభివ ృద్ధి చెందడంతో పాటు ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందించడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిఏసిఎస్ అధ్యక్షులు వేచలపు జనార్ధన్, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్ పిఎసిఎస్ డైరెక్టర్లు సుంకర బాబ్జి, చిటికెల సత్యనారాయణ, రాజుపేట సర్పంచ్ బొడ్డేటి వెంకటరమణ, మండల తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు

చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రామ చైతన్య

విశాలాంధ్ర-కే కోటపాడు: గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు డయేరియా. డెంగ్యూ మొదలగు అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు చౌడువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రామ చైతన్య తెలిపారు. మండలంలోని గొండు పాలెం గ్రామంలో సోమవారము పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. కాలువలు , మంచినీటి బోర్లు, వాటర్ ట్యాంకు మొదలగు వాటి వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. కాలువల వద్ద నీరు నిలవ ఉండకుండా బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నట్లయితే ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. గ్రామాలు పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులతో పాటు పంచాయతీ కార్యదర్శి ఎం పి హెచ్ ఓ. సన్యాసిరావు. పీహెచ్ఎన్. కనక వేణు మలేరియా మండల సబ్ యూనిట్ అధికారి ఎస్వీ రమణ పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు అభయ హస్తం పెన్షన్ అందేది ఎప్పుడు ?

- కూటమి ప్రభుత్వంలో నిలిచిపోయిన పథకం..
- మహిళలు చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వని వైనం..

విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్ : డ్వాక్రా మహిళలకు అభయ హస్తం పెన్షన్ పై నీలి నీడలో కమ్ముకున్నాయని అనకాపల్లి జిల్లా డ్వాక్రా పొదుపు సంఘాల సమైక్య కార్యదర్శి కామిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అభయ హస్తం ద్వారా కట్టిన డబ్బులను తిరిగి చెల్లించాలని నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయం ఎదుట అనకాపల్లి జిల్లా డ్వాక్రా పొదుపు సంఘాల సమైక్య కార్యదర్శి కామిరెడ్డి లక్ష్మి ఆధ్వర్యంలో అభయ హస్తం బాధ్యత మహిళలు భారీ సంఖ్యలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభయ హస్తం పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ఈ పథకం కింద మహిళలు చెల్లించిన డబ్బులు ఇస్తామని చెప్పి ఉసూరుమనిపించిందన్నారు. ఈ పథకాన్ని నిలిపివేసిన కూటము ప్రభుత్వం మహిళలకు చెల్లించాల్సిన డబ్బులను కూడా చెల్లించకపోవడంతో మహిళలు అసంత ృప్తికి గురవుతున్నారు. 60 సంవత్సరాలు వయసు నిండిన మహిళలకు పింఛన్ సౌకర్యం కల్పించేందుకు అప్పటి ముఖ్యమంత్రి దివంగనేత వైఎస్ఆర్ రాజశేఖర్రెడ్డి అభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ పథకం ద్వారా నర్సీపట్నం మండలం గబ్బడ గ్రామానికి చెందిన మహిళలు సుమారు 600 మంది అభయ హస్తం పథకానికి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఇందులో 400 మంది మహిళలు అర్హులైనప్పటికీ కేవలం 60 మందికి మాత్రమే ఈ అభయ హస్త పథకం ద్వారా నెలకి 500 రూపాయలు చొప్పున చెల్లిస్తున్నారని తెలిపారు. మిగతా సభ్యులకు కూడా అభయ హస్తం పథకం వర్తింపు చేసి అభయ హస్తం పథకాన్ని కొనసాగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వెంకటరమణ , రైతు సంఘం జాతీయ సమితి సభ్యులు పి.గంగాభవాని , అనకాపల్లి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొండలరావు , నాతవరం మండలం సిపిఐ మండల కార్యదర్శి చిన్నయ్యనాయుడు , అభయ హస్తం బాధిత మహిళలు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

తహసిల్దార్ కు వినతి

విశాలాంధ్ర-పాయకరావుపేట: శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని మండలంలోని నామవరం గ్రామానికి చెందిన మసీద్ ఈ మదీనా డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముస్లింలు మాట్లాడుతూ గ్రామంలో 45 కుటుంబాలకు సంబంధించి 150 మంది ముస్లింలు ఉన్నామని, ఏళ్ల తరబడి స్మశాన వాటిక లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఉన్న సెంటు స్థలంలో అంత్యక్రియలు చేయలేక ఇబ్బందులు పడుతున్నామని, మరణించిన వారికి అంత్యక్రియలు జరిపే సమయంలో గోతులు తవ్వితే, గతంలో మరణించగా పూడ్చిన వారి అస్తిపంజరాలు బయటపడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు చర్యలు తీసుకుని శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ముస్లింలు కోరారు. ఈ మేరకు తహసిల్దార్ మహేశ్వరరావు మాట్లాడుతూ విచారణ చేసి శ్మశానానికి స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ షేక్ వెంకా సాహెబ్, సెక్రటరీ నాగూర్, ట్రెజరర్ షాజహాన్, నత్తార్, ఇస్మాయిల్, సుభాన్, మీరా పాల్గొన్నారు.

కబ్జా కోరల నుండి చెరువులను రక్షించండి ...

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం రెవెన్యూ సర్వేనెంబర్ 83లో ఉన్న పాత చెరువులో దురాక్రమణలు తొలగించాలని, లంచాల మత్తులో నిద్ర అవస్థ నటిస్తూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ, పంచాయతీ, దేవాదాయ శాఖ, ఆర్టీసీ అధికారులు, దురాక్రమణదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ కార్మిక కర్షక నేత రెడ్డిపల్లి సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. రెడ్డిపల్లి మాట్లాడుతూ చోడవరం రెవెన్యూ సర్వే నెంబర్ 83 లో సుమారు ఎ.39.74 సెం.లు లో పాత చెరువుగా పిలవబడే సాగునీటి చెరువు లో ఎ.3.70సెం.లు ఆర్టీసీ కు కేటాయించగా అందులో రెండు ఎకరాల్లో ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మించి మిగిలిన ఎకరా 70 సెంట్లు లీజుకు ఇచ్చే పద్ధతిలో స్థానిక ఎమ్మెల్యే, కూటమి నేతుల అండదండలతో అధికారులు దురాక్రమణ దారులతో కుమ్మక్కయ్యారని తెలియజేశారు. దీనిపై ప్రజాప్రయోజనమై పాత చెరువు కబ్జాలపై ఏ.పి. హైకోర్టులో కేసు వేసినట్లు, పాత చెరువులో దురాక్రమణాలను తొలగించాల్సిందిగా ప్రభుత్వాధికారులకు కోర్టు నోటీసులు ఇచ్చినట్లు తెలియజేశారు. పట్టణంలోని ప్రజలు వాడుక నీరు, వాన, వరద నీరు పాత చెరువు లోకి పోతోందని, మేజర్ పంచాయతీలో గల ఏకైక పెద్ద చెరువు అని తెలిపారు. వర్షాలు, వరదలు, వచ్చినప్పుడు పట్టణంలోని పల్లపు ప్రాంతాలైన బాలాజీ నగర్, రెల్లి కాలనీ, గునిశెట్టి వారి వీధి, దుద్దు వీధి, ద్వారకా నగర్ మునిగిపోకుండా చెరువు మీదకు వర్షపు నీటిని మళ్లిస్తుంటారని తెలిపారు. చెరువు దిగువ ప్రాంత రైతాంగానికి సాగునీరు ఆయకట్టుగా చేసుకుని వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. చెరువు మీద ఆధారపడి వ్యవసాయదారులు, మత్స్యకారులు జీవనం సాగిస్తున్నట్లు తెలియజేశారు. చెరువు కబ్జాలపై హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు వారు ఎటువంటి చెరువులను ఆక్రమించకూడదని, చెరువులో ఉన్న నీరుని, కాపాడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అధికారులు నిర్లక్ష్యం కారణంగా, న్యాయస్థానం ఆదేశాలను బేఖాతరు చేస్తూ దౌర్జన్యంగా చెరువుని కప్పివేస్తున్నారని, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి ఆక్రమణలను నిలుపుదల చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు. కబ్జాదారులు, వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు చేపట్టేందుకు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలియజేశారు.

సహకార సంఘం ఉద్యోగులు ధర్నా

విశాలాంధ్ర-వి.మాడుగుల: న్యాయమైన తమ కోర్కెలను అమలు చేయడంతో పాటు సుమారు 7 సంవత్సరాల క్రితం ప్రభుత్వం విడుదల చేసిన జీవోను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సహకార సంఘాల ఉద్యోగులు సోమవారం స్థానిక సహకార సంఘం బ్యాంకు ముందు ధర్నా చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (జేఏసి) పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో గల డీసీసీబీల వద్ద ధర్నా జరుగుతున్నట్టు గానే మాడుగులలో కూడా సహకార సంఘ ఉద్యోగులు మండలంలో గల డిసిసిబి వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు బొడ్డేటి లక్ష్మణరావు, బోరా ఈశ్వరరావు, తూరుబిల్లి రామారావు తదితరులు మాట్లాడుతూ సహకార సంఘాల ఉద్యోగ అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం 2019లో విడుదల చేసిన జీవోను అమలు చేయాలని, అలాగే పదవీ విరమణ వయస్సు 62కు పెంచాలని, 2019 తరువాత విధులలో చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, గ్రాడ్యుటి నీ 5 లక్షల వరకు పెంచుతూ పే రివిజన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నందారపు వెంకటరమణ, ఎన్.శాంతి, పి .రమేష్, చిట్టి రాజు, మాడుగుల డీసీసీబీ బ్యాంకు పరిధిలో ఉన్న అన్ని సంఘాల ఉద్యోగులు పలువురు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికి దశల వారి ఆందోళన....

పిఏసిఎస్ సిబ్బంది హెచ్చరిక

విశాలాంధ్ర-రావికమతం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సహకార సంఘాలు ఉద్యోగులు రావికమతం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వద్ద సోమవారం పలువురు ఉద్యోగులు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యుగులు మాట్లాడుతూ గత కొంత కాలంగా తమ సమస్య లు పరిష్కరించాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దానిలో భాగంగా డిసిసిబి బ్రాంచ్ వద్ద ఆందోళన బాట పట్టామన్నారు. ఇప్పటికే ఈ నెల 6న నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన ఉద్యోగులు రానున్న రోజుల్లో వివిధ రూపాల్లో నిరసన తెలుపుతామని చెప్పారు. జీవో నెంబర్ 36 ను అమలు చేయాలని, ఐదేళ్లకు ఒకసారి వేతన సవరణ చేయాలని, 2019 - 24 మధ్య పెండింగ్ లో ఉన్న వేతన సవరణ చేపట్టి మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేసారు. అలాగే చట్ట ప్రకారం గ్రాడ్యుటి చెల్లింపులు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల వలె సహకార సంఘాల ఉద్యోగులకు కూడా 62 ఏళ్ల పదవి విరమణ చట్టం అమలు చేయాలని, ఐదు లక్షల తక్కువ కాకుండా ప్రతి ఒక్కరికి ఆరోగ్య భీమ సౌకర్యం కల్పించాలని, ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్న్ భీమా పాలసీ చేయించాలని డిమాండ్ చేసారు. అంతేకాకుండా ఉద్యోగుల ద్యూ టు పద్దులను రద్దు చేయాలన్నారు. సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ వినతి పత్రం అందజేశారు. సమస్య లపై చర్యలు చేపట్టకుంటే ప్రణాళిక పద్ధతులలో విశాఖ సహకార సంస్థ తో పాటు, విశాఖ డిసిసిబి ప్రధాన కార్యాలయం, విజయవాడ రాష్ట్ర సహకార కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే జనవరి 5 నుంచి విజయవాడ సహకార కేంద్ర బ్యాంక్ వద్ద రిలే అధ్యక్షులు చేపడతా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మేడివాడ, రావికమతం, చిన పాచిల, కొత్తకోట సహకార సంఘాల సిబ్బంది పాల్గొన్నారు....

జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థినులకు ఆత్మరక్షణ శిక్షణ ప్రారంభం



విశాలాంధ్ర-రోలుగుంట: రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి నుల భద్రత, శారీరక దృఢత్వం కోసం ఆత్మరక్షణ శిక్షణ తరగతులను హెచ్ఎం టీ.వి. శేషగిరిరావు సోమవారం ప్రారంభించారు. డీఈవో సూచనల మేరకు శిక్షకుడు మురళీ కృష్ణప్రతి సోమవారం, మంగళవారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు శిక్షణ ఇస్తారు. అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థినులు తమను తాము రక్షించుకునే నైపుణ్యాలు పెంపొందించడమే కార్యక్రమం లక్ష్యమని, ఈ కార్యక్రమానికి నాగజ్యోతి, ఉపాధ్యాయులు హాజరయ్యారు, తల్లిదండ్రులు అభినందించారు.

టిడిపి నుంచి గనిశెట్టి కనకరాజు, దమ్ము రమేష్ సస్పెండ్

టిడిపి అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి పార్లమెంట్ పెందుర్తి నియోజకవర్గం, పెందుర్తి మండలం, చింతగట్ల గ్రామ పంచాయతీకి చెందిన గనిశెట్టి కనకరాజు, దమ్ము రమేష్ ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ఒక పత్రిక ప్రకటనలో సోమవారం తెలిపారు.

రైతులు, మహిళల భద్రతే లక్ష్యంగా సాయికృష్ణ ముందడుగు

తంపరమూల చేలకు వీధిదీపాలు ఏర్పాటు చేసిన కర్రి సాయికృష్ణ



విశాలాంధ్ర-మునగపాక: మేజర్ పంచాయతీ మునగ పాక పరిధిలో రైతులు,మహిళలు రాత్రివేళ చేలకు వెళ్లి తిరిగే సమయంలో ఎదుర్కొంటున్న భద్రతా, చీకటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ కీలక ముందడుగు వేశారు. గత నెల రైతు సంఘ సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు,సొంత నిధులతో 12 మూల సంఘాల పరిధిలో వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, ఇప్పటికే ములబందగోడి,పేటకట్టు,మునిలితల్లి మూల సంఘాల చేల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు పూర్తి చేశారు. ఈ ప్రాంతాల్లో వెలుగు విరజిమ్మడంతో రైతులు,మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ సాయిక ృష?కు క ృతజ్ఞతలు తెలిపారు.తాజాగా తంపరమూల సంఘం మరియు పల్లపు కాలువ సంఘాల పరిధిలో కూడా చేల్లో వీధిదీపాల ఏర్పాటు పనులు చేపట్టారు.ఉదయం ప్రారంభమైన పనులను సాయికృష్ణ స్వయంగా పర్యవేక్షిస్తూ,అతి పెద్ద పరిధి కావడంతో రెండు రోజులు సమయం పట్టినా,ప్రతి స్థంభంపై లైట్లు అమర్చేలా చర్యలు తీసుకున్నారు.అనంతరం రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేసి విద్యుత్ వెలుగులను ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులు,మహిళలు మాట్లాడుతూ ఇప్పటివరకు చీకటి కారణంగా ఎదుర్కొన్న అనేక ఇబ్బందులకు ఈ లైట్లు శాశ్వత పరిష్కారం అయ్యాయని,ఇకపై భయం లేకుండా చేలకు వెళ్లి తిరిగి రావచ్చని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో కర్రి సాయిక ృష? మాట్లాడుతూ మునగపాక పరిధిలో మిగిలిన 8 మూల సంఘాల చేలకు కూడా త్వరలోనే వీధి దీపాల ఏర్పాటు పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమం అనంతరం తంపరమూల సంఘం కమిటీ సభ్యులు,రైతులు సాయిక ృష?ను సాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్,పిఎసిఎస్ చైర్పర్సన్ విల్లూరి నరసింగరావు,తంపరమూల రైతు సంఘం అధ్యక్షులు శరగడం జగన్,మాజీ గ్రామ సర్పంచ్ టెక్కలి రమణ బాబు,కాండ్రేగుల భాగ్యరాజ్,పీలా క్రాంతితో పాటు తంపరమూల సంఘం కమిటీ సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్
మొదటి అంతస్థు, సాయి టవర్స్, సిరీస్ కంపెనీ ప్రక్కన, అశోక్ నగర్, విజయవాడ
ఎఫ్.ఎ.నెం.305/2025

బిట్వీన్:
M/s. రాయల్ ఎంఫీల్డ్
(ఎ యూనిట్ అఫ్ ఐచర్ మోటార్స్ ఎల్ టి డి.,) **- అప్పీలుదారు**
వర్సెస్
మొహమ్మద్ తాజుద్దీన్ **- ప్రతివాదిటు,**

శ్రీ మొహమ్మద్ తాజుద్దీన్, S/o. షఫీ, ముస్లిం, ఇంటి నెం.2-5/1, నర్సీపట్నం, అనకాపల్లి డిస్ట్రిక్ట్, ఆంధ్ర ప్రదేశ్ - 531116.

పైన ఉదహరించిన M/s. రాయల్ ఎంఫీల్డ్, (ఎ యూనిట్ అఫ్ ఐచర్ మోటార్స్ ఎల్ టి డి.,) వారు, విశాఖపట్నం జిల్లా వినియోగదారు కమిషన్-1 వారు వెలువరించిన తీర్పు **సి.సి.నెం.173/2024 ది.12-03-2025** పై అప్పీలు దాఖలు చేయగా, సదరు రాష్ట్ర కమిషన్ ద్వారా మీకు పంపిన నోటీసు అందుకోలేక పోయినందున, మీకు తెలియజేయునది ఏమనగా, పైన ఉదహరించిన రాష్ట్ర కమిషన్, విజయవాడ నందు **ది.19-01-2026** ఉదయం **గం.10:30** ని.లకు హాజరై మీ అక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానం జరుగునని తెలియజేయడమైనది.

ఆర్. నాగజ్యోతి, న్యాయవాది
విజయవాడ, సెల్: 96405 77888

మండల యాదవ్ సంఘం అధ్యక్షులుగా కరక రాజు

విశాలాంధ్ర-కశింకోట: మండల యాదవ్ సంఘం అధ్యక్షులుగా మండలంలోని జమాదుల పాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కరక రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన జిల్లా యాదవ్ నాయకులు,కుటుంబ సభ్యులు ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా యాదవ్ సంఘం అధ్యక్షులు భరి?కాన బాబురావు, జిల్లా కార్యదర్శి కరక సోమినాయుడు, అనకాపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పంచదార్ల సూరిబాబు సమీక్షంలో కశింకోట మండల యాదవ్ సంఘం అధ్యక్షులుగా కరక రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందరరేగా రాజు మాట్లాడుతూ జిల్లా సంఘం నాయకులకు నియోజకవర్గ నాయకులకు క ృతజ్ఞతలు తెలిపారు. నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు, మండలంలోని యాదవ్ లకు, ఏ అన్యాయం జరిగినా వారి వెంట నేను ముందుండి వారికి న్యాయం జరిగే వరకూ పోరాడతానని తెలిపారు. రాజు కి పదవి రావడం పట్ల పలువురు యాదవ్ నాయకులు, యాదవ్ కుటుంబ సభ్యులు తదితరులు హర్ష వ్యక్తం చేశారు.

తిరుమల పాదయాత్ర చేస్తున్న గోవిందలకు ఆతిథ్యం

విశాలాంధ్ర-కశింకోట: అనకాపల్లి నుండి తిరుమలకు 11 మంది గోవిందుల పాదయాత్ర ఆదివారం మధ్యాహ్నాం ప్రారంభమైంది. రాత్రికి కశింకోట మండలం తాళ్లపాలెం చేరుకున్నారు. వారికి స్థానిక పత్రికా విలేకరి మూర్తి తన నివాసంలో బస ఏర్పాటు చేశారు. మరో విలేకరీ శ్రీనివాసరావు సద్ది ఏర్పాటు చేశారు. సోమవారం రెండవ రోజు పాదయాత్ర మంగళవారం ప్రారంభమైంది. మండలంలోని చింతలపాలెం గ్రామ వాస్తవ్యులు మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకునాయుడు. గొబ్బూరు పాల సంగం అధ్యక్షులు పప్పల అప్పారావు ఆధ్వర్యంలో సద్ది ఏర్పాట్లు జరిగాయి. అనంతరం నూకు నాయుడు. అప్పారావు గోవిందులకు చిరు సత్కారం చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆ శ్రీనివాసుని ఆశీస్సులతో గోవిందల యాత్ర విజయవంతం కావాలని కోరారు. ఈ యాత్రలో 11 గోవిందలు అనకాపల్లి నుండి దాడి నాయుడు, యల్లపు వెంకట రమణాజి, చింతల హేమంత్, వడిసిల నవీన్, అనకాపల్లి మండలం సీతానగరం నుండి దాడి కార్తీక్, విశాఖ నుండి వేగి కోటేశ్వరరావు, వేగి సూర్యరావు, చింతల అగ్రహారం నుండి బిశెట్టి జగదీష్, మునగపాక మండలం వాడ్రా పల్లి నుండి పిల్లి సూర్యనారాయణ, బుద్ధ సత్యనారాయణ, మళ్ళ త్రినాధరావు లను నరసింగబిల్లి వెంకటేశ్వర స్వామి గుడి వరకు సాగనంపారు ఈ కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ మరపురెడ్డి గిరిబాబు గ్రామ ఉపాధ్యక్షులు ఎర్ర జోతి కుమార్ బూత్ ఇంచార్జ్ కాపుశెట్టి శివ పచ్చి కూర శ్రీనివాసరావు. రాము పాల్గొన్నారు.

ఏపీ ఎన్.జి.జి.ఓ. నక్కపల్లి తాలూకా యూనియన్ అధ్యక్షులుగా కొంతం శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పాయకరావుపేట: ఏపీ ఎన్.జి.జి.ఓ. నక్కపల్లి తాలూకా యూనియన్ అధ్యక్షులుగా మండలంలోని మాసాహెబ్ పేట గ్రామానికి చెందిన, మంగవరం ప్రాథమిక ఆసుపత్రిలో ఎం.పి.హెచ్.ఎస్. గా పనిచేస్తున్న కొంతం శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ కు సంబంధించి స్థానిక మండల పరిషత్ కార్యాలయం జరిగిన ఎన్నికల్లో 11 మంది సభ్యులకు గాను 11 నామినేషన్లు రావడంతో సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జీవీ రమణబాబు తెలిపారు. ఇందులో అసోసియేషన్ అధ్యక్షుడిగా కొంతం శ్రీనివాసరావు, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ గా పి.రామ గోవిందు, వైస్ ప్రెసిడెంట్లు గా పి.రాముడు, సిహెచ్. రామకృష్ణ బి.లక్ష్మణ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సెక్రెటరీగా ఆర్. రాము, జాయింట్ సెక్రెటరీలుగా ఎస్.కె.రంజాన్ బిబి, కే.ప్రభాకర్ కుమార్, ఎం.దుర్గా శివ గణేష్, డి.కుమారి, ట్రెజరర్ గా ఎం.వెంకట రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని పలువురు ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్లో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయు దు ఆంధ్ర క్రికెట్ కోచ్ ప్యానెల్ నెంబరు మన్నాజీ పెద్దబోదుగల్లం హై స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు .వీటిని సోమవారం ఆయన చేతుల మీదుగా హెచ్ఎం జయశ్రీ, మరియు పీడీ .అమ్మాజీ లకు అందజేశారు .ప్రతి ఏట ఇకనుంచి విద్యార్థులకు టీ షర్ట్ లు,స్పోర్ట్స్ కిట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. 2002 లో స్థానిక ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవాహ్నిక దీక్షతో శివ పంచాయతన పూర్వక శత చండీ యాగ పూర్ణాహుతి

వేద పండితులు, రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ రేజేటి శ్రీరామాచార్యుల దంపతులచే యాగపూరాహుతి

విశాలాంధ్ర-అనకాపల్లి: లోక కళ్యాణార్థమై నవాహ్నిక దీక్షతో శివ పంచాయతన పూర్వక శత చండీయాగ మహెూత్సవ పూరా?హుతి కార్యక్రమం రేజేటి శ్రీరామాచార్యుల దంపతులచే వేద పండితులు భక్తులు సమక్షంలో అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. కార్యక్రమం రేజేటి చక్రవర్తి,కన్నబాబు,మారుతి ఆధ్వర్యం లో జరిగింది. సాయంత్రం కళ్యాణి భాగవతారని చే హరికథ కాలక్షేపం జరిగింది . అనంతరం ఆ చండీ మాత క ృప కటాక్ష వీక్షణలతో అత్యంత దిగ్విజయంగా జరిగిన నిర్వహణ అనంతరం శ్రీ గౌరీ పరమేశ్వరుల కళ్యాణం యాగ ప్రాంగణమే కాకుండా పురవీధులలో వేద పండితుల మంత్రోఛటేనలు నాలుగు దిక్కుల మారు మ్రోగాయి. ఈ కార్యక్రమంలో చండి ఉపాసకులు, వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .

రైతు భరోసా, పీఎం కిసాన్ పథకాలు అమలు జరగలేదంటూ జిల్లా కలెక్టర్ కు రైతు ఫిర్యాదు



విశాలాంధ్ర-పాయకరావుపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసిన రైతు భరోసా, పీఎం కిసాన్ పథకాలు అమలు జరగలేదంటూ పాయకరావుపేట పట్టణానికి చెందిన విసరపు దుర్గ భవాని శంకర్ జిల్లా కలెక్టర్ కు పి.జి.ఆర్.ఎస్. లో ఫిర్యాదు చేశారు. ఈ సందరరేగా రైతు దుర్గా భవాని శంకర్ మాట్లాడుతూ తనకు రెండున్నర ఎకరాల పంట భూమి ఉందని, ప్రభుత్వాలు అందజేసే రైతు భరోసా, పీఎం కిసాన్ పథకాలకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ తనకు పథకాలు అమలు జరగలేదని తెలిపారు. పథకాలు అమలు జరగకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులను అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరించారని వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఏడాదికి 20వేల రూపాయల సహాయం, వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం కారణంగా గత రెండేళ్లుగా సహాయం పొందక 40 వేల రూపాయలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రైతు భరోసా, పిఎం కిసాన్ పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సిఐటియు అఖిలభారత మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సబ్బవరం: సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి 2026 జనవరి 4 వరకు జరుగుతున్న సందరరేగా సోమవారం సబ్బవరం మండలం కేంద్రం లో సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిసెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభ జయప్రదానికై కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ మహాసభల్లో పలు తీర్మానాలు చేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు రూప కల్పన జరుగుతుందని అన్నారు. ఫార్మా, బ్రాండిక్స్, బిల్డింగ్, ముఠా, ఆటో, యూనివర్సిటీ, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు, వివో ఏ, తదితర పారిశ్రామిక కార్మికుల ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పని గంటల పెంపు వంటి అంశాలపై ఎప్పటికే పలు పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. అసంఘటిత రంగకార్మికులు, స్కీం వర్కర్స్ సమస్యలపై సిఐటియు నిరంతరంగా పోరాడుతుందని గని శెట్టి అన్నారు. ఈ మహాసభలు జయప్రదానికై అందరూ తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వివి రమణమ్మ, వరలక్ష్మి, బి రమణమ్మ, గొరేష్ తదితరులు పాల్గొన్నారు.

రబీ పంట కాలానికి ఆర్ బి కె ద్వారా విత్తనాలు పంపిణి

విశాలాంధ్ర-రావికమతం : రబీ పంట కాలానికి రావికమతం మండలంలో ఆర్ బి కె ద్వారా అపరాలు (విత్తనాలు) పంపిణి చేస్తున్నట్టు రావికమతం వ్యవసాయ అధికారి రమేష్ బాబు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులకు అందించిన వివరాలు మేరకు మండలం లో పంట విస్తరణ మేరకు మినిమలు, పెసలు, వేరు శనగ విత్తనాలు ఉన్నాయని పేర్కొన్నారు. మినిమలు బిపిఎస్ రకం 14.56 క్వింటాలు, పెసలు ఐఎంపి-2 - 14 రకం 1.36 క్వింటాలు, వేరు శనగ %ఎ%6 రకం 26.20 క్వింటాలు అందుబాటులో వివరించారు.

ధాన్యం కొనుగోలు కేందాన్ని ప్రారంభించ నున్న ఎమ్మెల్యే రాజు

కొత్తకోట ప్రాథమిక సహకార సంస్థ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం చోడవరం ఎమ్మెల్యే రాజు ప్రారంభిస్తున్నట్టు రావికమతం వ్యవసాయ అధికారి రమేష్ బాబు తెలిపారు. రైతులు సౌకర్యం కోసం వారు పండించిన పంట ను కిట్టు బాటు ధరలో అమ్ముకునే వెలుసు బాటు ఉందన్నారు..

సిసి డ్రైన్ కాలవ నిర్మాణ పనులు ఎంపిటిసి పరిశీలన

విశాలాంధ్ర-రావికమతం : మండలంలో కొత్తకోట అంబేద్కర్ కాలనీ, అరందతి కాలనీ లలో సుమారు రూ 4 లక్షల మండల పరిషత్ నిధులతో సిసి డ్రైన్ కాలవలు నిర్మాణం చేపట్టి నట్టు కొత్తకోట -2 ఎం పి టిసి పూడి దేవ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీ లో స్థానిక కమ్యూనిటీ హల్ నుంచి రాబర్ట్ మాస్టారు ఇంటి వరకూ గతంలో పెట్టిన రూ 2 లక్షల నిధులతో పాటు మరో రూ 2 లక్షల నిధులు ఖర్చు చేసి సిసి డ్రైన్ నిర్మాణం పూర్తి చేశామ న్నారు.అలాగె అరందతి కాలనీ లో మంజేటి రాము ఇంటి నుంచి మాకవరపాలెం రోడ్డు వరకూ రూ 2 లక్షల నిధులతో సిసి డ్రైన్ నిర్మాణం చురుగ్గా సాగుతోందని ఎంపిటిసి పూడి దేవ వివరించారు.

సాగు ధ్రువపత్రాలు మంజూరు చేయాలి

కుమారపురం రెవెన్యూ రైతులు

విశాలాంధ్ర-పాయకరావుపేట: సాగు చేసుకుంటున్న భూములకు సాగు ధ్రువ పత్రాలు మంజూరు చేయాలని మండలంలోని కుమారపురం రెవెన్యూ పరిధిలోని రైతులు కోరుతున్నారు. ఈ మేరకు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో కొంతమందికి గతంలో ప్రభుత్వం భూములు పంపిణీ చేసినట్లు తెలిపారు. సుమారు 25 ఏళ్ల క్రితం ప్రభుత్వం మంజూరు చేసిన భూములు అమ్మగా, తాము కొనుగోలు చేశామని తెలిపారు. అప్పటినుంచి తమ ఆధీనంలోనే భూములు ఉన్నాయని, తామే జీడి తోటలు వేసుకుని పంటలు పండించుకుని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే గ్రామంలో భూములపై సర్వే జరుగుతుందని, రికార్డుల ప్రకారం సర్వేలో తమకు భూములు అమ్మిన వారి పేర్ల మీద భూములు ఉన్నట్టుగా నమోదు చేస్తున్నారని తెలిపారు. రెవిన్యూ సిబ్బంది చేస్తున్న సర్వేలో ప్రస్తుతం సాగులో ఉన్న తమ పేర్ల పైన భూములు ఉన్నట్లుగా గుర్తించి, సాగు ధ్రువ పత్రాలు అందజేసి, రికార్డుల ప్రకారం తమ పేర్లు నమోదు చేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో గవ్వల భారతి, ఆర్. నరేంద్ర, గరికిన భానుడు, బత్తిన శ్రీను, చిటిమాని జాన్, వి. అమ్మాజీ, పిక్కి కొండలరావు, నాగరాజు, వరలక్ష్మి, రమణ తదితరులు పాల్గొన్నారు.

రసాబాసాగా జరిగిన మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం రసాబాసాగా జరిగింది.స్థానిక ఎంపీపీ భోకం సూర్యకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు పలు సమస్యలపై సంబంధిత అధికారులను నిలదీశారు. ఈ సందరరేగా మహిళా మార్ట్ నిధులు గోల్మాల్ పై నిగ్గు తేల్చాలని నారపాడు సర్పంచ్ మామిడి శంకర్రావు వెలుగు ఏపీఎం శ్రీనివాస్ ను నిలదీశారు.దీనికి పలువురు సభ్యులు మద్దతు ఇస్తూ మహిళా మార్ట్ 35 లక్షలతో ఏర్పాటుచేశారని, దీనికి సంబంధించి మహిళా మార్ట్ లాభనష్టాలను తేల్చి చెప్పాలని పలువురు సభ్యులు పట్టుబడ్డారు. మహిళా మార్ట్ నష్టాలు రావడం ఏమిటని నిలదీశారు. అలాగే ఉపాధి హామీ పనుల లో పలు పంచాయతీలలో కల్వర్ట్ లు, డ్రైనేజీలు, మట్టి రోడ్లు నిర్మాణాల పనులకు నిధులు ఎందుకు మంజూరు చేయలేదని ఏపీవో టి.వసంతరావును అసకపల్లి సర్పంచ్ కర్రి నర్సింగరావు, పైడివాడ అగ్రహారం ఎంపీటీసీ సీరం అప్పలరాజు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు నిలదీశారు. అలాగే మండలంలోని పలు ఆర్ అండ్ బి రోడ్లు శిధిలావస్థకు చేరాయని ఈ రోడ్ల అభివ ృద్ధి పనులు ఎప్పుడు చేస్తారని పలువురు సభ్యులు ఎ. ఈ ని నిలదీశారు. దీనికి సంబంధించిన ఆర్ అండ్ బి ఏ ఈ బాలరాజు సమాధానం ఇస్తూ గొట్టివాడ- రావులమ్మ పాలెం రోడ్డు ఒక కోటి 96 లక్షలతో 4.2 కిలోమీటర్లు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి అని అన్నారు. అలాగే అసకపల్లి- లంకెలపాలెం రోడ్డు పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. బలిజపాలెం -నారపాడు రోడ్డు 2.1 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి నిధులు వ ం ం జూ ెం ా న ట ్ల తెలిపారు.అలాగే గొల్లలపాలెం పంచాయతీ డంపింగ్ యార్డ్ కి స్థలం కేటాయించాలని సర్పంచ్ మోపాడ అప్పారావు అధికారులను నిలదీశారు. ఈ విషయమై స్థానిక ఎంపీపీ భోకం సూర్యకుమారి స్పందిస్తూ మండలంలోని పలు గ్రామాలలో డంపింగ్ యార్డ్ స్థలాలు కేటాయింపులో రెవెన్యూ అధికారులు ఇబ్బంది కలిగిస్తున్నారని తక్షణమే డంపింగ్ యార్డులకు స్థలం కేటాయించాలని డి టి ని ఆదేశించారు. డిగ్రీ కళాశాలకు కేటాయించిన ఐదు ఎకరాల స్థలం సరిహద్దులు గుర్తించి ఆక్రమణలకు గురకాకుండా రక్షించాలని డిగ్రీ కళాశాల అభివ ృద్ధి కమిటీ కన్వీనర్ మామిడి శంకర్రావు కోరారు. నారపాడు పంచాయతీలో హెల్త్ సెంటర్ కు స్థలం కేటాయించాలని కోరారు. బంగారమ్మ పాలెం, ఇరువాడలో తాగునీటి సురక్షిత పథక%శీ% వాటర్ ట్యాంకులు శిదిలా వ్యవస్థకు గురయ్యాయని, తక్షణమే కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఆ పంచాయతీల సర్పంచులు సంబంధిత అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. పద్మజ, సీనియర్ అసిస్టెంట్ పి.వి. పంతులు, వైస్ ఎంపీపీ -1 శరగడం ఝాన్సీ లక్ష్మీ రాణి రాము, వైస్ ఎంపీపీ-2 మామిడి లక్ష్మి కొండాజీ, పలు శాఖల అధికారులు, పలువురు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రహదారులా,.... మురికి కాలువలా...?

- ప్రధాన రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం మేజర్ పంచాయతీ పరిధిలో మెయిన్ రోడ్లు పైనే మురికి నీరు ప్రవహిస్తూ.... ప్రధాన రోడ్లన్నీ డ్రైనేజీలను తలపిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్డుపై వున్న భోజన హెూటల్లో లాడ్జిలు దుకాణాలు నుండి వస్తున్నటువంటి నీరు రోడ్లపై పొంగి పారుతుండటంతో పాత బస్టాండ్ నుండి కాలేజీ వరకు రోడ్లన్నీ మురికి కూపాలుగా మారాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా ఉన్న కందర్ప పండు బాబు షాపింగ్ కాంప్లెక్స్ వద్ద కుళ్లు బురద మెయిన్ రోడ్డు పై ప్రవహిస్తోంది. రత్నం రెస్టారెంట్, సాయిరాం గ్రాండ్, సాయిరాం పార్లర్ ల నుండి వెలువడే వ్యర్థాలు తో పట్టణంలో ప్రధాన రహదారి డ్రైనేజీగా మారడం తో దోమలు, వైరస్ ఎక్కువై ప్రజలు తరచూ అంటువ్యాధులు తో బాధపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చోడవరంలో బడా రెస్టారెంట్ హెూటల్ నుంచి సాయిరాం గ్రాండ్ రోడ్ నుండి ఆ పక్కనే ఉన్న హాస్పటల్ నుండి వ్యర్థపదార్థాలు రోడ్డుపైకి డ్రైనేజీ ల్లో కొట్టుకు వస్తున్నాయని, పక్క వ్యాపారస్తులకు, ప్రజలకు కుళ్ళు వాసన రావడంతో ప్రజలు బాటసారులు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు, బాటసారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు స్కిడ్ అవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. తక్షణమే చోడవరం పంచాయతీ అధికారులు, సిబ్బంది మెయిన్ రోడ్ లో ఏరులై పారుతున్న డ్రైనేజీలు కాలువల్లో పూడికతీత లు తీసి మరమ్మత్తులు చేప చేపట్టాలని స్థానికులు ప్రజా సంఘాలు మహిళలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకులపై రాజకీయం తగదు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని వాడ్రాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకంపై కొందరు నాయకులు రాజకీయం చేయడం సరి కాదని కొందరు గ్రామ పెద్దలు పేర్కొన్నారు.కొంత మంది నాయకులు పనిగట్టుకొని మరీ మధ్యాహ్న భోజన పథకంపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని ఆరోపించారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులసమావేశంలో కొంతమంది కుట్రపన్ని అక్కడ విధులలో ఉన్న వారిని తొలగించి తమకు చెందిన వారికి ఆ ఉద్యోగాలను అమ్ముకోవడానికి చూస్తున్నారని ఇది రాజకీయాలు చేసే ప్రదేశం కాదు అని రాజకీయ నాయకులు ఇలాంటి చవకబారు పనులకు దూరంగా ఉండాలి అని కొంతమంది గ్రామ పెద్దలు పేర్కొన్నారు.దీనికి దీటుగా స్కూలులో పిల్లలు అందరూ భోజనాలు చాలా బాగున్నాయిని చెప్పడం చాలా ఆనందంగా వుందని ఆ ఉద్యోగులు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ఘనంగా మేఘా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని సత్యవరం గ్రామం లో పాస్టర్ జాన్ కాల్విన్ చర్చిలో మండల రూరల్ పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో మేఘా క్రిస్మన్ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందరరేగా క్రిస్మస్ శు భసందేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, కీర్తి సీతారాం, నియోజకవర్గ క్రిస్టియన్ విభాగ అధ్యక్షులు నెలపర్తి నాగేశ్వరావు, నెలపర్తి అర్జున్ రావు, చిరుకూరి పేర్రాజు, సీకోల కొండబాబు, వద్దాది వాసు తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ ని సందర్శించిన మండల మోనిటరింగ్ సిబ్బంది

విశాలాంధ్ర-నక్కపల్లి: విద్యా శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం మండలం లో చినదొడ్డిగల్లు హైస్కూల్ ను మండల మోనిటరింగ్ సిబ్బంది ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో బోధనకు సంబంధించిన అంశాలతోపాటు పలు అంశాలను సభ్యులు పరిశీలించారు. ముఖ్యంగా పదవతరగతి వందరోజుల ప్రణాళికలు ఏ మేరకు చేపడుతున్నారో స్వయంగా పరిశీలించారు.మద్యాహ్న భోజనం పరిశీలించారు.పాఠశాల పరిస రాలు పరిశుభ్రంగా ఉండడంతో హెచ్.ఎమ్ బాలాజీని అభినందించారు.విద్యార్థుల హాజరు, విద్యార్థుల పఠననైపుణ్యాలు, తోపాటు వ్రాతపుస్తకాలను పరిశీలించారు. మండలవిద్యాశాఖాధికారి1 కే నరేష్, మండల విద్యాశాఖాధికారి2 రుత్తల నాగన్నదొరతోకూడిన బ ృందంలో తెలుగు ప్రభావతి,హిందీ రమణీకుమారి,ఇంగ్లీష్ వై వి రమణ,లెక్కలు రమేష్, సైన్స్ ప్రభాకర్,శేషగిరిరావు,సోషల్ ఏసుదేవుడు పాల్గొన్నారు.

సర్వే ఎంప్లాయిస్ జిల్లా, డివిజన్ కార్యవర్గాల ఎన్నిక

జిల్లా అధ్యక్షునిగా ప్రసాద్, డివిజన్ అధ్యక్షులుగా బి.జగదీష్, బి.వెంకటేశ్వరరావు, సత్తిబాబు

విశాలాంధ్ర-అనకావల్లి: ఆంధ్రప్రదేశ్ సర్వే ఎంప్లాయిస్ అసోసి యేషన్ అనకాపల్లి ఆధ్వర్యంలో సర్వే ఎంప్లాయిస్ జిల్లా, డివిజన్ కార్యవర్గాల ఎన్నిక ఆదివారం రాత్రి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు ఆర్. చిరంజీవి రావు ఆధ్వర్యంలో అనకాపల్లి అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు రావాడ త్రిమూర్తి, శ్రీకాకుళం జిల్లా సర్వే ఎంప్లాయిస్ సంఘంనకు చెందిన ఎస్.అప్పలస్వామి సంఘం ఎన్నికల అధికారులుగా సి.హెచ్.జగదీశ్ సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. .అనకాపల్లి జిల్లా అధ్యక్షులు : టీడీవి ప్రసాద్, (మండల సర్వేయర్, చోడవరం), ఉపాధ్యక్షులు: ఎస్ఎం. అన్సారీ (సీనియర్ సహాయకులు, ఏడి ఆఫీస్, అనకాపల్లి)కార్యదర్శి : కె.మహేష్, (గ్రామ సచివాలయ సర్వేయర్, అచ్యుతాపురం మండలం) సహాయ కార్యదర్శి : కొణతాల భాస్కర రావు (గ్రామ సచివాలయ సర్వేయర్, కశింకోట మండలం) కోశాధి కారి : లాలం అప్పారావు, (మండల డిప్యూటీ సర్వేయర్, సబ్బవరం) ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా .యు.జగన్నాథ రావు, వి.ప్రసాద్, సాయి కుమార్, మేఘన, ఎం.ఎం.కే.ఎ. నాగేశ్వర రావు ,కృష్ణసాయిలు ఎంపికయినట్లు తెలిపారు. డివిజన్ అధ్యక్షులుగా బి.జగదీశ్, బి. వెంకటేశ్వర రావు, పి.సత్తిబాబు. ఉపాధ్యక్షులు : పి.పవన్ అయ్యప్ప, ఎస్.కే.అమనుల్లా, బి.దేవి ప్రసాద్. కార్యదర్శులు : ఎన్.భరత్ వర్మ, జి.వరుణ్ కుమార్, ఎస్.డి.ఎం.ప్రశాంత్. సహాయ కార్యదర్శులు : వి.వి.రమణమూర్తి, వి.సత్యనారాయణ, జాజుల శ్రీను, .కోశాధికారులు : బి.అరవింద్, ఎం.కిరణ్ మైకెల్, లోవరాజు లను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని అభినందించిన రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భాద్యత నడుచుకుంటూ సమస్యలు వచ్చినపుడు దీటైన రీతిలో స్పందించి సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలని హితవు పలికారు.

మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలి

- మునగపాక మండలం ఉద్యమాలకు పోరాటగడ్డ

- మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర-మునగపాక: మునగ పాక మండలం ఉద్యమా లకు పోరాటగడ్డ అని,మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని, మేజర్ పంచాయతీ మునగపాకలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం ఎదురుగా రిలే నిరాహారదీక్ష మొదలైంది.రెవెన్యూ డివిజన్ పై రిలే నిరాహార దీక్షలకు మాజీ మంత్రివర్యులు,అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రచురించిన జీ.వో 1491 ద్వార మునగపాక మండలం అనకాపల్లి రెవిన్యూ డివిజన్ నుంచి నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో కలపడం అన్యాయమని ప్రభుత్వం వెంటనే 1491 జీ.వో రద్దుచేయాలని అన్నారు.అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా గతంలో ఏ విధంగా అయితే మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో కొనసాగించారో అదేవిధంగా కొనసాగించాలన్నారు.నక్కపల్లి రెవిన్యూ డివిజన్లో కలపడం వలన ఈ ప్రాంతానికి చెందిన అన్నివర్గాల ప్రజల సమస్యలు వివరించేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.కానీ ప్రభుత్వ అనాలోచిత నిర?యాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడి నిర?యాన్ని తక్షణమే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం ఎదురుగా వైసీపీ యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో,వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ సారధ్యంలో మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని మొదటిరోజు రిలే నిరాహార దీక్షలు తిమ్మరాజుపేట, ఒంపోలు గ్రామాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, జడ్పీటీసీ పెంటకోట సోము సత్యనారాయణ, సర్పంచులు భీశెట్టి గంగ అప్పలనాయుడు,దిమ్మల అప్పారావు, నరాలశెట్టి సూర్యనారాయణ, బొద్దపు శ్రీరామమూర్తి, తిమ్మరాజుపేట గ్రామ ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్,వైసీపీ నాయకులు శరగడం జగన్నాధరావు,ఆడారి కాశీబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిదేళ్ళ బకాయిలను

ఒకేసారి ఎలా చెల్లిస్తాం?

- నీటి తీరువా చెల్లించాలంటూ రెవెన్యూ అధికారుల ఒత్తిడిపై రైతులు గగ్గోలు

విశాలాంధ్ర-కే కోటపాడు: వర్షపు నీటిపై ఆధారపడే పల్లపు భూములకు నీటి తీరువా చెల్లించాలని రెవెన్యూ అధికారులు రైతులకు డిమాండ్ నోటీసులు అందిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఎనిమిది సంవత్సరాల బకాయిలు ఒకేసారి చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. రైతులకు విద్యార్థులకు ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు కావాలన్నా, ముందు వారి పేరుపై ఉన్న నీటి తీరువా బకాయిలు చెల్లిస్తేనే పత్రాలు మంజూరుచేస్తామని వీఆర్వోలు ఖరాఖండిగా చెబుతున్నారు. గతంలో ప్రభుత్వం నదీ పరివాహక ప్రాంతాలు , రిజర్వాయర్ల ద్వారా నీటి సౌకర్యం పొందుతున్న భూములకు మాత్రమే నీటి తీరువా చెల్లించుకునేవారు. ఆ నీటి ద్వారా సంవత్సరం అంతా పంటలు పండిస్తుండేవారు. ఇప్పుడు కొత్తగా సాగునీటి చెరువుల క్రింద భూములకు కూడా నీటి తీరువా చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సాగునీటి చెరువులపై ఆధారపడే భూముల్లో వర్షం పడితేనే పంటలు పండుతాయి, లేకపోతే పంటలు వేసే పరిస్థితి ఉండదు. అటువంటప్పుడు వర్షాధారంపై పండించే భూములకు నీటి తీరువా ఎందుకు చెల్లించాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. అది కూడా గత ఎనిమిది సంవత్సరాలుగా అడగకుండా ఒకేసారి బకాయిలు చెల్లించాలని వత్తిడి చేయడం అన్యాయమని రైతులంటున్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులను వివరణ కోరగా ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు రైతులకు డిమాండ్ నోటీసులు అందజేయడం జరిగిందన్నారు. కే కోటపాడు మండలంలో సుమారు 6 కోట్ల రూపాయల వరకు బకాయిలు పేరుకుపోయాయి అన్నారు . వర్షాధార పంటలకు కూడా నీటి తీరువా చెల్లించాల్సిందేనని , ఎక్కడైతే నీటి సంఘాలు ఏర్పడ్డాయో అక్కడ నీటి తీరువా వసూలు చేయడం జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

ఆందోళనకు దిగిన పిఎసిఎస్ ఉద్యోగులు

విశాలాంధ్ర-చోడవరం : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) ఉద్యోగులు తమ అపరిష్క ృతంగా ఉన్న తమ దీరకాలిక సమస్యలు పరిష్కరించాలంటూ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం ఆందోళనకు దిగారు. ఈ మేరకు చోడవరం డి.సి.సి.బి. ప్రధాన కార్యలయం వద్ద ఆందోళనకు దిగారు. ఈ కార్యక్రమంలో చోడవరం పరిధిలో గల పిఎసిఎస్ సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

గొట్టివాడ నుండి అంతకాపల్లి బీటీ రోడ్డు పనులు ప్రారంభం



విశాలాంధ్ర-సబ్బవరం: మండలం లోని గొట్టివాడ నుండి అంతకాపల్లి, రావలమ్మ పాలెం వయా గుల్లేపల్లి రోడ్డు వరకు 1 కోటి 96 లక్షల నిధులతో 4.6 కిలోమీటర్లు ఆర్ అండ్ బి బి.టి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. అంతకాపల్లి పంచాయతీ రావులమ్మ పాలెం గ్రామంలో ఇటీవల జరిగిన మన పల్లెకు- మన ఎమ్మెల్యే కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు గ్రామ పెద్దలకు ఇచ్చిన మాట ప్రకారం మూడు రోజుల్లో గొట్టివాడ లా యూనివర్సిటీ నుంచి అంతకాపల్లి మీదగా రావులమ్మ పాలెం మీదగా గుల్లేపల్లి కనెక్టింగ్ రోడ్డు వరకు పనులు ప్రారంభించారు దీంతో గొట్టివాడ, అంతకాపల్లి, రావులమ్మపాలెం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గత పది ఏళ్లగా రోడ్డు శిధిలావ్యవస్థ లో పాడయి పోవడం వల్ల వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలకు చాలా ఇబ్బందిగా పడేవారు, దీంతో ఈ రోడ్డు పనులు ప్రారం భించడంతో వాహనదారులు, బాటసారు లు, గ్రామ ప్రజలు కష్టాలు తీరినట్లయిందని ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.